# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ శుక్రవారం, 01 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 03 పేజీలు 08 వెల : 6/-


## ప్రజలకు చేరువయ్యేందుకే
# పాదయాత్ర..

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పోరాడుతాం
- 6న ఢిల్లీలో ధర్నా
- మీ నమ్మకాన్ని కాపాడుకుంటాం.. అన్నీ హామీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్
- వికారాబాద్ జిల్లా పరిగిలో జనహిత పాదయాత్ర ప్రారంభం
- పాల్గొన్న టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, సురేఖ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు ఈ నెల 6వ తేదీన ఢిల్లీలో ధర్నా చేపడుతామని, ఈ పోరాటంలో ప్రజల ందరూ తమ వెంట ఉండాలని, ఎప్పుడైతే పోరాటం ప్రజా ఆందోళనగా మారుతుందో అప్పుడు విజయం సాధిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకే తాము పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. 'జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్' కార్యక్రమంలో 'జనహిత' పాదయాత్రను వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాఘవపూర్‌లో గురువారం ఆమె ప్రారంభించారు. ఈ పాదయాత్రలో టీపీసీసీ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. రాఘవపూర్ నుంచి పరిగి వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో ప్రేమతో, కష్టపడి పాదయాత్రకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్ర అనే ఆచారం చాలా పురాతనమైనదని, దేశంలోని మసీదులు, దేవాలయాలు వంటి పవిత్ర స్థలాలకు వెళ్ళినప్పుడు నడుచుకుంటూ వెళ్తామన్నారు. 3,500 కిలోమీటర్ల పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ తమకు కొత్త దారి చూపించారని తెలిపారు. ఆయన చూపించిన దారిలో తామూ నడుచుకుంటూ ప్రజల మధ్యకు వచ్చామని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు మాట్లాడిన తెలంగాణను మోడల్‌గా చెప్తారని తెలిపారు.

మిగతా 8లో..




# 3 నెలల్లో తేల్చండి

- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కేసులో సీజేఐ ధర్మాసనం తీర్పు
- హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును తోసిపుచ్చిన సుప్రీం
- రాజకీయ ఫిరాయింపులు అడ్డుకోకపోతే ప్రజాస్వామ్య పునాదులకే ముప్పు
- అనర్హత విషయంలో స్పీకర్ నిర్ణయాధికారాన్ని పార్లమెంట్ పున:పరిశీలించాలి

**న్యూఢిల్లీ :** తెలంగాణలో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై తీర్పు వెలువరించిన నాటి నుంచి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో గతేడాది నవంబర్ 22న రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. మొత్తం 'పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల పై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా మూడు నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎమ్మెల్యే విచారణను కొనసాగించడానికి అనుమతించొద్దు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు' అని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే పార్టీ మారిన వారిపై న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించింది. పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలపై త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఏడాది జనవరి 15న బీఆర్ఎస్, ఆ పార్టీ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, జి.జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్,

మిగతా 8లో..

## రాజ్యాంగాన్ని అవహేళన చేయవద్దు



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పుపై బిఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సిజెఐకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తరఫున ఎన్నికైన 10 ఎంఎల్‌ఎలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా..కష్టకాలంలో పార్టీ వెంట ని లిచిన లక్షలాది కార్యకర్తలకు కెటిఆర్ ధన్యవాదాలు చెప్పారు. 20 నెలల నుంచి రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అడ్డగోలు, అప్రజాస్వామిక, అవినీతి రాజకీయాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పార్టీకి అండగా ఉన్న లక్షలాదిమంది కార్యకర్తలు గొప్ప స్ఫూర్తిని చాటారని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పుతో రానున్న మూడు నెలల్లో 10 నియోజకవర్గా ల్లో ఉప ఎన్నికలు వస్తాయని, ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పని చేద్దామని కార్యకర్తలకు కెటిఆర్ పిలుపునిచ్చారు. స్పీకర్ పదవిని అడ్డంపెట్టుకొని రాజ్యాంగాన్ని అవహేళన చేయవద్దని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపుల పైన రాష్ట్రానికో నీతి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక నీతి, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక నీతి అన్నట్టుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అవకాశవాద వైఖరిని ప్రశ్నించి తనకు వెన్నుముక ఉందని నిరూపించుకునే అవకాశం రాహుల్‌కు వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజాస్వామిక సూక్తులను వల్లెవేస్తూ తిరిగితే సరిపోదని, తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించిన ఫిరాయింపులను తిరస్కరించాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. లేకుంటే రాహుల్ గాంధీ చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని హెచ్చరించారు. దేశ ప్రజాస్వామిక చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కోసం బిఆర్ఎస్ తరఫున సమర్థవంతమైన వాదనలు వినిపించిన న్యాయవాద బృందానికి ధన్యవాదాలు తెలిపారు. సత్యమేవ జయతే.. జై కెసిఆర్! జై తెలంగాణ! అని కెటిఆర్ నినదించారు. రాష్ట్రంలో పార్టీ మారిన ఎంఎల్‌ఎల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ ఎక్స్ వేదికగా స్పందించారు.

# ఇరిగేషన్ భూముల్లో సౌరకాంతులు

- నీటిపారుదల శాఖ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు
- భూముల పరిరక్షణకు తక్షణమే చర్యలు
- వాలంతరి, టి.జి.ఇ.ఆర్.ఎల్ భూముల్లో ఆక్రమణల తొలగింపు
- హైడ్రా, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో నీటిపారుదశాల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తం గా నీటిపారుదల శాఖ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావే శంలో కూడా ఈ అంశంపై చర్చించినట్లు నీటిపారుదల శాఖ లమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలో నీ టిపారుదల శాఖ భూములు, వాటి ఆక్రమణల అంశంపై నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్,ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇంజనీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ) అంజద్ హుస్సేన్, ఇంజనీర్ ఇన్ చీఫ్(అడ్మినిస్ట్రేషన్) రమేష్ బాబు, వాలంతరి డైరెక్టర్ జెనరల్ అనిత, హైడ్రా ఎస్పీ అశోక్ తదితరులతో మంత్రి ఉత్తమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న భూముల పరిరక్షణకు అత్యవసర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్యాక్రాంతం అయిన భూములను యుద్ధప్రాతిపదికన స్వాధీనం చేసుకుని వాటి చుట్టూ కంచె నిర్మాణాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఎదుర్కొంటున్న భూములను న్యాయస్థానాల్లో గెలిచేందుకు ప్రత్యేక సీనియర్ న్యాయవాది నియామకం చేస్తామన్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న ఎంతో వి లువైన వాలంతరి,



టిజిఇఆర్ఎల్‌భూముల్లో ఉ న్న ఆక్రమణలను తొలగించేందుకు కార్యచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. రాజేంద్రనగర్ పరిధిలో ఉన్న గండిపేట సమీపంలోని హిమాయత్ సాగర్, కిస్మత్ పుర, రాజేంద్రనగర్ పరిధిలోని వాలంతరి, టిజిఇఆర్ ఎల్‌కు చెందిన 42,6-30 ఎకరాలకు గాను 13,1-31ఎకరాలు కబ్జాకు గురైనట్లు ప్రభుత్వం ఇప్పటికే గుర్తించిందన్నారు. అందులో ఐ.టి.ఐ.ఆర్ అధీనం లో ఉన్న 81.26 ఎకరాల అంశం కోర్టు పరిధిలో ఉండగా, మరో50.13 ఎకరాలు ఆక్రమణకు గురైందని మంత్రి అధికారులకు వివరించారు. ఈ ఆక్రమణ లపై జిల్లా కోర్టులో 20 కే సులు పెండింగ్ లో ఉండగా, హైకోర్టు పరిధిలో మరో రెండు కేసులు నడుస్తున్నాయన్నారు. భూ ములను పరిరక్షించేందుకు నీటిపారుదల శాఖ పరంగా ప్రత్యేక సీనియర్ న్యాయవాదిని నియమించనున్నట్లు మంత్రి తెలిపారు.

## భువనగిరి పట్టణ అభివృద్ధి నిరంతర ప్రక్రియ

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

8లో..



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 01-08-2025
2

## టిఎన్జీవో ఆధ్వర్యంలో పదవి విరమణ అధికారులకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించి, గురువారం పదవి విరమణ పొందుతున్న పలువురు అధికారులను టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని జిల్లా పశుసంవర్ధక శాఖలో దాదాపు 40 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ఏవో బి సుధారాణి ని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా అటవీ శాఖలో దాదాపు 38 సంవత్సరాలుగా వివిధ హోదాల విధులు నిర్వహించి, నేడు పదవి విరమణ పొందుతున్న ఏవో ఓ భాస్కర్ రావు ను టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి, చెన్నూరు యూనిట్ అధ్యక్షుడు అభిషేక్, నాయకులు ప్రకాష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

మండలంలో అందుగుల పేట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ హాయంలో ఒక్క కొత్త రేషన్ కార్డును సైతం జారీ చేయలేదని, దీంతో చాలా మంది పేదలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల, సన్న బియ్యం పంపిణీతో ప్రతి పేదవాడు మూడు పూటలా సన్న బియ్యంతో కడుపు నిండుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అనడానికి ఇదే నిదర్శనమని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రోడ్లు, విద్యా సౌకర్యాలు వంటి పలు రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరేందర్, కాంగ్రెస్ నాయకులు బైరనేని లక్ష్మణ్, కారోబార్ మధుకర్, స్థానిక రేషన్ డీలర్ వెంకటరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలతో అధునాతన సాంకేతిక విద్య

### మండల తహశీల్దార్ సతీష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు అడ్వాన్సుడ్ టెక్నాలజీ హబ్ లుగా మారి అత్యాధునిక మౌలిక వసతులతో అధునాతన సాంకేతిక విద్య అందించడం జరుగుతుందని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో పట్టణ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ తో కలిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి) వాల్ పోస్టర్లను, బ్యాడ్జీ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలతో నైపుణ్యతతో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారం, ప్రముఖ ఇండస్ట్రీలో భగస్వామ్యంతో యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో ఇండస్ట్రీ 4.0 మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం జరుగుతుందన్నారు. యువత భవిష్యత్తు కోసం 5 వేలకోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా 111 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.బోధన్ పట్టణం రెంజల్ బేస్ ప్రాంతానికి చెందిన మీనాజ్ అనే వ్యక్తి మట్కా నిర్వహిస్తున్నాడని, అతను మట్కా నిర్వహించేది పోలీస్ ,టాస్క్‌ఫోర్స్ వారికి సమాచారం ఇవ్వకుండా ఉండేందుకు గాను అతని వద్ద నుండి ప్రతి నెల 5000 నుండి 10,000రూపాయల వరకు సూఫియాన్ అనే వ్యక్తి వసూలు చేసేవాడని తెలిపారు. ఇప్పటివరకు 2 లక్షల రూపాయలు వసూలు చేశాడని గత రెండు నెలల నుండి మీనాజ్ డబ్బులు ఇవ్వక పోవడంతో అతన్ని టాస్క్ ఫోర్సు వారికి పట్టిస్తానని ,చంపుతానని సూఫియాన్ శుక్రవారం మీనాజ్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు మేరకు సూఫీయాన్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు సిఐ తెలిపారు.ఎవరైనా చట్టవిరుద్ధమైన,ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిగా సాధించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం 2025 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా 400 తాటి మొక్కలు నాటడంతో పాటు గీత కార్మికులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు సహజ సిద్ధమైన, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించడం జరిగింద న్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు తమ ఇండ్లలో మొక్కలు నాటి పరిరక్షించాలని తెలిపారు. మండలంలోని పొక్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా 200 మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల పరిధిలో కూరగాయల మొక్కలను అభివృద్ధి చేసి, తాజా కూరగాయలు పొందేందుకు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను ప్రారంభించారు. పాఠశాలలోని వంటశాల, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన, పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో పలు ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థానాలలో నిలువాలని అన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటులో భాగంగా అనువైన ప్రదేశం కొరకు స్థల పరిశీలన చేశారు. పల్లె దవాఖానా ఆయుష్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. మండలంలోని అంగ్రాజ్ పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణుల వివరాలను ఎప్పటి కప్పుడు నవీకరించాలని, సమయానుసారంగా చేసు కోవలసిన పరీక్షలు, తీసుకోవలసిన మందులు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తహశీల్దార్ మల్లిఖార్జున్ తో కలిసి సందర్శించి, రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధ నలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయా లన్నారు. చెన్నూరు మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను మున్సిపల్ కమీషనర్ మురళీ కృష్ణతో కలిసి పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 ద్వారా ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని ఆనందంగా జీవించాలి





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగి రిటైర్మెంట్ అనంతరం శేష జీవితాన్ని, అతను, అతని సతీమణి ఇరువురు ఆనందంగా జీవించాలని డిజిఎం ఎస్ఈ(ఈ అండ్ ఎం), ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ ఎస్ సురేష్ ఆకాంక్షించారు. ఏరియా స్టోర్స్ లో డిప్యూటీ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించి గురువారం ఉద్యోగ విరమణ పొందుతున్న సీనియర్ అసిస్టెంట్ పరుశురాములు ఆయన సతీమణి సుశీల దంపతులను, అదేవిధంగా జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందుతున్న బియ్యాల తిరుపతి లను గురువారం స్టోర్స్ ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి,ప్రశంస పత్రం,బహుమతులు, జ్ఞాపకను అందజేశారు. అనంతరం స్టోర్స్ ఇంచార్జ్ ఎస్ సురేష్ మాట్లాడుతూ, పరుశురాములు, తిరుపతి క్రమశిక్షణ గల కార్మికులు అని,క్రమశిక్షణతో తమ విధులు నిర్వహించి,పూర్తి ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. వీరిని ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని జీవిస్తూ,ఎల్లప్పుడు రక్షణతో విధులు నిర్వహించాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవితాన్ని సుఖంగా సంతోషంగా జీవించడంతోపాటు ఆరోగ్యాన్ని సైతం కాపాడుకోవాలన్నారు. అనంతరం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా స్టోర్స్ సిబ్బంది, ఐఎన్టీయూసీ, నాయకులు, పదవి విరమణ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వారి సహచర ఉద్యోగులు, మిత్రులు,కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యోగ విరమణ కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ ఇంజనీర్ శశిధర్, స్టోర్స్ సిబ్బంది, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, స్టోర్స్ పిట్ కార్యదర్శి కే ఓదేలు, ఐఎన్టియుసి నాయకులు డి కిషోర్, స్టోర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన కృష్ణవేణి విద్యార్థులు

### అభినందించిన మందమర్రి సిఐ, ఎస్ఐ లు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. గురువారం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పట్టణంలోని మందమర్రి సీఐ కార్యాలయంలో సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, కోచ్ రాం వేణు మాట్లాడుతూ, జులై 28న జిల్లాలోని లక్షట్టిపేట్ మహాత్మా గాంధీ జ్యోతిబాపులే పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో జిల్లా నుండి 300 విద్యార్థులు పాల్గొనగా, కృష్ణవేణి విద్యార్థులు జావెల్లింగ్ త్రో పోటీలో అండర్ 16 విభాగంలో దురిశెట్టి నిశాంత్, అండర్ 14 విభాగంలో షహబాజ్ లు మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారని తెలిపారు. పోటీల్లో నిశాంత్, షహబాజ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయిలో ప్రధమ, ద్వితీయ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ,చదువుతోపాటు క్రీడల్లో సైతం ముందుండాలని, క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం కలిగి, జీవితంలో ఉన్న స్థాయి చేరుకోవడానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఆగస్టు నెలలో హన్మకొండలో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం ఉత్తమ ప్రతిభను కనబరిచి, పట్నానికి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుణవతి, ఉపాధ్యాయులు మోకనపల్లి బద్రి, శ్రీజ, షరీనా, శివాని, సదానందం, కృష్ణమోహన్, వెంకటస్వామి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

### మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి, పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులు వారి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ సూచించారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు పోలీస్ అధికారులు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పోలీస్ అధికారులు వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న కమిషనర్ అదనపు డీసీపీ అడ్మిన్ సి రాజు, ఇన్స్పెక్టర్ ఎన్ నరేష్ బాబు, ఆర్ఎస్ఐ ఇన్స్పెక్టర్ జే సమ్మయ్య దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించి, శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు, ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు. గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి, కీలకంగా విధులను నిర్వర్తించే వారిని, ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి, ఉన్నత స్థానాలకు ఎదగ గలరని తెలిపారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఇకపై కుటుంబ సభ్యులతో హాౌతమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు ఘనంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో 13 బెటాలియన్ కమాండెంట్ మూర్తి , స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి , ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి , సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శుక్రవారం,
01-08-2025



# జూపిటర్స్ కోచింగ్ సెంటర్‌ను సీజ్ చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, కనీస సౌకర్యాలు, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జూపిటర్స్ నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్ పై చట్టపరంగా చర్యలు తీసుకొని, కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, టీబిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు జాగిరి రాకేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ సంజయ్ మాదిగ కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సము దాయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోచింగ్ సెంటర్ ను విద్యాశాఖ, మున్సిపల్, అగ్నిమాపక శాఖ, వివిధ ఏ ఇతర శాఖల నుండి ఎలాంటి అనుమతులు నిర్మాణం సైతం పూర్తికాని మూడంతస్తుల ఇంటి భవనంలో, కింద కుటుంబాల నివసిస్తుండగా, పై అంతస్తులో కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారన్నారు. 08 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలను అడ్మిషన్లు తీసుకుంటూ, ఒక్క అడ్మిషన్ విలువ కోచింగ్, హాస్టల్ కు లక్షలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యను వ్యాపారం చేస్తూ, వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ భవనంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, తెలిసి తెలియని చిన్న పిల్లలను అడ్మిషన్ తీసుకొని ఉంచడం వలన ఏదైనా ప్రమాదాలు జరగరానిది జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పిల్లల బంగారు భవిష్యత్తును సంబంధిత అధికారులు దృష్టిలో పెట్టుకొని, విచారణ జరిపించి, అధిక ఫీజులను అరికట్టి, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్వహిస్తున్న ఆ కోచింగ్ సెంటర్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు.

## ఘనంగా ప్రాఫిట్ షూ కంపెనీ ఎండి కోటేశ్వర్ జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రాఫిట్ షూ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బిఎస్ కోటేశ్వర్ జన్మదిన వేడుకలు గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రాఫిట్ షూ కంపెనీ స్టోర్స్ మేనేజర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కల్వరి యువశక్తి అనాధ ఆశ్రమంలో అనాధ వృద్ధులు, మానసిక వికలాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులకు, మానసిక వికలాంగులకు బ్లాంకెట్లు, పండ్లు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ములుకాల కుమార్ (కల్వరి కుమార్), ప్రాఫిట్ షూ కంపెనీ స్టోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

విద్యా సంవత్సరం 2025-26 గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామాంతపూర్ లలో ఆంగ్ల మాధ్యమంలో ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు నిరుపేద గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ గురువారం వేరు వేరు ప్రకటనలో తెలిపారు. 2 గోండు, నాయక్పోడ్, 1 కొలాం (పిటిజి), 1 కోయ, 1 సుగాలీ, లంబాడా, 1 ఇతర గిరిజన సీట్లలో 3 బాలురు, 3 బాలికలను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జూన్ 1, 2018 నుండి మే 31, 2019 మధ్య జన్మించి ఉండాలని, జనన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా మున్సిపల్, కార్పొరేషన్, మున్సిపల్ బోర్డ్, తహశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, ఆదాయ ధృవీకరణ పత్రం మీ-సేవ ద్వారా పొంది ఉండాలని సూచించారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో 2 సెట్ లు గెజిటెడ్ అధికారి సంతకంతో ఆగస్టు 8 లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా భవన సముదాయంలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని, లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపిక అయిన విద్యార్థులకు పబ్లిక్ స్కూల్ వసతిగృహంలో ప్రవేశం కల్పించబడదని, సమీపంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు .ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రకటనలకే పరిమితమైన సింగరేణి గుర్తింపు సంఘం

- రెస్ట్ రూమ్, సేఫ్టీ లాకర్ ఏర్పాటుపై కరువైన పట్టింపు
- సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన ఏఐటీయూసీ నాయకులు యాజమాన్యంతో మాట్లాడామని, సమస్యలు పరిష్కరిస్తామని చెబుతూ, కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ ఆరోపించారు. గురువారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిపై కార్మికులను కలుసుకొని, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏఐటియుసి నాయకులు ఎన్నికల్లో గెలిచిన అనంతరం కార్మికులకు బాటా బూట్లు ఇస్తామని ప్రచారం నిర్వహించి, ఇప్పటివరకు వాటిపై మాట్లాడమని చెప్పడమే తప్ప బూట్లు ఇప్పించలేకపోతున్నారని ఆరోపించారు. అదేవిధంగా స్ట్రక్చరల్ సమావేశంలో కార్మికుల దుస్తులు, బూట్లు, హెల్మెట్ వంటివి భద్రపరచుకోవడానికి సేఫ్టీ లాకర్లు ఏర్పాటు చేయడానికి యాజమాన్యం అంగీకరించిందని చెప్పిన గుర్తింపు సంఘం నాయకులు ఇప్పటివరకు ఏ ఒక్క గనిపై రెస్ట్ హాల్ లు, సేఫ్టీ లాకర్లు కొత్తవి ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. కార్మికులు పాత షేడ్ లలోనే బట్టలు, బూట్లు పెట్టుకుంటున్నారని, వర్షం వస్తే పాత షేడ్ లలోనే ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుర్తింపు సంఘ నాయకులు యాజమాన్యాన్ని నాణ్యమైన రక్షణ పరికరాలు అడిగామని అనడమే తప్ప ఇప్పటివరకు ఇప్పించలేకపోయారని విమర్శించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు స్ట్రక్చరల్ సమావేశంలో సమస్యలపై మాట్లాడామని చెబుతూ, ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మందమర్రి, భూపాలపల్లి ఏరియాలలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచినా, స్ట్రక్చర్ సమావేశాలు పెట్టక, అప్పటి గుర్తింపు సంఘంతో కలిసి పోయారని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో రిటైర్మెంట్ రోజునే కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేస్తామని హామీ ఇచ్చిన గుర్తింపు సంఘం నాయకులు సన్మానాలకే పరిమితమయ్యారే తప్ప బెనిఫిట్స్ ఇప్పించడంలో శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. ఎవరైనా కార్మికులు చనిపోయి ఉంటే వారికి ఫార్మర్ అండ్ సర్వైవర్ ఖాతా ఉన్నవారి నామినీలకు పెన్షన్ రావడంలేదని, దీనిపై ఏఐటియుసి నాయకులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. అలవెన్సులపై ఐటి మాఫీ అధికారులకు ఎలాంటి కమిటీ లేకుండా యాజమాన్యం అమలు చేస్తుండగా, కార్మికులకు మాత్రం అమలు చేయడానికి కమిటీకి ఒప్పుకున్న ఘనత ఏఐటీయూసీ కి దక్కుతుందని ఎద్దేవా చేశారు. అన్ని గనులపై సరిగ్గా మట్టి గుట్టుకలు రాకపోవడంతో కోల్ కట్టర్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో జూలై మాసంలోనే కార్మికులకు లాభాల వాట చెల్లించాలని డిమాండ్ చేసిన గుర్తింపు సంఘం నాయకులు జులై నెల గడుస్తున్నా ఇప్పటికీ కంపెనీకి వచ్చిన లాభాలను ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా చెల్లించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్, నాయకులు దొండ నవీన్, రాంబాబు లు పాల్గొన్నారు.

## భవిష్యత్‌కు బాటవేసే బడిగా డాఫోడిల్స్ పాఠశాల

- యువత మాదకద్రవ్యాల వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలి
- డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ పిలుపు!
- టొబాకో ఫ్రీ జనరేషన్ అనే మాదకద్రవ్యాలపై డాఫోడిల్స్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు
- ఈ ప్రదర్శన కార్యక్రమంతో చెర్మన్ చింతల నరేందర్ కు ప్రశంసల వర్షం






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

యువత మాదకద్రవ్యాల వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలని రానున్న తరం ఆరోగ్యంగా ఉండాలంటే.టొబాకో ఫ్రీ జనరేషన్ తప్పనిసరి అని డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం నర్సంపేట లోని డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో నికోటిన్, సిగరెట్, గుట్కా వంటి మాదకద్రవ్యాలు,మానసిక నాశనం చేసే పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు,టొబాకో ఫ్రీ జనరేషన్ అనే కార్యక్రమం పై భారీ ర్యాలీ నిర్వహించి నర్సంపేట లోని ప్రధాన కూడలిలో ఈ కార్యక్రమం పై ప్రత్యేకంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలపై ప్రదర్శన కార్యక్రమాలు ఎడ్యుకేషనల్ ఛార్ట్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ.విద్యార్థులు, యువత తమ లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, నెగటివ్ దారుల్లోకి మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న తరం ఆరోగ్యంగా ఎదగాలంటే,వారిలో చిన్నప్పటి నుంచే చైతన్యం పెంచాలి. టొబాకో లాంటి మానసిక నాశనకర అలవాట్లపై విద్యార్థులకి యువతకి అవగాహన కల్పించడం చాలా అవసరం అని అన్నారు.అనంతరం తమతమ జీవితాలతో పాటు సమాజ భవిష్యత్తు గురించి ఆలోచించే విద్యాసంస్థలు అరుదు... అలాంటి అరుదైన విద్యా ఆలయం డాఫోడిల్స్ పాఠశాల అంటూ ఈ ప్రదర్శనలు చూసిన ప్రతి ఒక్కరు చెర్మన్ చింతల నరేందర్ కు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానో పాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు

- మేకల శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి
- సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, వికలాంగులకు ఉచిత ప్రయాణం


**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 3 జోన్ కు చెందిన మేకల శ్రీనివాస్ కుటుంబానికి ఆటో కార్మిక సేవా సమితి అండగా నిలిచింది. గురువారం శ్రీనివాస్ స్వగృహంలో సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, బ్లాంకెట్లు అందజేశారు. ఈసందర్భంగా సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, పట్టణానికి చెందిన మేకల శ్రీనివాస్ గత కొన్ని రోజుల కిందట కాలు ఇన్ఫెక్షన్ రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యులు కాలును తీసివేశారన్నారు. గతంలో కరోనా సమయంలో అతని భార్య కరోనా తో మృతి చెందిందని, నేడు శ్రీనివాస్ కాలు తొలగించడంతో వారి కుటుంబం జీవనోపాధి కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఒక బాబు కలడని తెలిపారు.నిరుపేద కుటుంబాలకు ఆటో కార్మిక సేవా సమితి వెన్నంటి ఉంటూ, వారికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. పట్టణంలో సేవాసమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు వికలాంగులకు కేటాయించిన రెండు ఆటోలలో ఉచిత ప్రయాణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ఆవిష్కరించారు. సేవా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్, కోశాధికారి గోశిక ప్రభాకర్ చెందిన రెండు ఆటలలో గర్భిణీ స్త్రీలు, వికలాంగులు ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్ సూరం శ్రీనివాస్, కోశాధికారులు గోశిక ప్రభాకర్, బొల్లు రవి, అడ్వైజర్ చొప్పరి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, బత్తిని రాజేష్, ఎండి ఇన్నూస్, ఆకుల శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిట్టల రవి, భూపాల్, చంద్రయ్య, ఎనగందుల శ్రీనివాస్, సేవాసమితి దాతలు సకినాల శంకర్, గొల్లపల్లి శ్రీనివాస్, నేరేటి శ్రీశైలం, బబ్బెర రవి, రత్నం వెంకటస్వామి లు పాల్గొన్నారు.

## "తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల - ప్రతిపాదన సఫలం"

- నాలుగు కోర్సులతో ప్రారంభించాలని ఉత్తర్వు జారీ చేసిన యోగితరాణ
- ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ కృషి
- రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన
- ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల తెలంగాణ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవం చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా చేసిన ప్రతిపాదన సఫలీకృతమైంది. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపాదించిన విషయం తెలిసిందే. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తే ఉత్తర తెలంగాణ జిల్లాలో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని గుర్తించి ఏళ్ల తరబడి విద్యార్థులు డిమాండ్ చేస్తున్న అంశాన్ని ఎమ్మెల్యే గత అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసికెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే కృషి వల్ల తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల నాలుగు కోర్సులతో మంజూరు చేసినట్లు ఉన్నత విద్యాశాఖ సెక్రటరీ యోగితరాన ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అసెంబ్లీలో ప్రస్తావించిన అంశానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగస్టు 15లోగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఉద్యోగులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలి**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఆగస్టు 15లోగా పరిష్కరించాలని, అదేవిధంగా ఉద్యోగులందరూ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (టీజీఈజేఏసి) జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి, డిప్యూటీ చైర్మన్ భూముల రామ్మోహన్ లు పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ, జేఏసీ రాష్ట్ర నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాస్ ల నాయకత్వంలో టీజీఈజేఏసి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నిసార్లు మనవి చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించడం, మంత్రుల కమిటీ, అధికారుల కమిటీ అని వివిధ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ, ఉద్యోగుల సమస్యలను పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఉద్యోగుల సమస్యలను ఆగస్టు 15 లోపు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మారం జగదీశ్వర్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు. టీజీఈజేఏసి రాష్ట్ర కార్యవర్గానికి ఉద్యోగులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, పోరాటాలకు సహకరించాలని కోరారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 01-08-2025


# "తెలంగాణ విశ్వవిద్యాలయ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం"

**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్**

**యూత్ కాంగ్రెస్ నాయకులు మోయిన్, మాజీ కార్పొరేటర్ గడుగు రోహిత్**

**తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల కాంగ్రెస్ ప్రభుత్వంలో సాకారం పై సంబరాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని డిచ్పలిలో గల తెలంగాణ విశ్వ విద్యా లయానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసిన సంద ర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వ హించారు. అనంతరం పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేణు రాజ్ మాట్లా డుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్ అన్నారు. విశ్వ విద్యా లయాలు స్థాపించాలన్న వాటిలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు బాటలు వేయాలన్న అధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా తెరాస ప్రభుత్వంలో కలగానే మిగిలిపోయిన తెలంగాణ విశ్వ విద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల కాంగ్రెస్ ప్రభుత్వంలో సాకారం అయిందని, దీనికి గల కారణం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నత విద్య పట్ల ఉన్న చిత్తశుద్ధినని ఆయన అన్నారు. విశ్వ విద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడంలో జిల్లాకు చెందిన కాంగ్రెస్ అగ్ర నాయకులందరూ ఎనలేని కృషి చేశారని, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మొదట నుంచి విశ్వవిద్యాలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, ముఖ్యంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి నియోజకవర్గంలో విశ్వవిద్యాలయం ఉన్నందున విశ్వ విద్యాలయానికి ఇంజనీరింగ్, కళాశాలను తీసుకు రావడానికి అనునిత్యం ఇంజనీరింగ్ కళాశాల అంశాన్ని రేవంత్ రెడ్డికి గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. అలాగే గత పది సంవత్సరాలు ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగమైన ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వ విద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాల కేటాయించాలని అనేకసార్లు ధర్నాలు రాస్తారోకోలు అప్పటి ప్రభుత్వ నాయకులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ఇంజనీరింగ్ కళాశాల సాధించడంలో ఎన్ ఎస్ యు ఐ పాత్ర మరువలేనిదని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి కావలసిన అన్ని వసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ,తెలంగాణ విశ్వవిద్యాలయానికి బడ్జెట్లో కేటాయింపులు మన ఈ ప్రజా ప్రభుత్వంలో పెరుగుతుందని, తెలంగాణ విశ్వ విద్యాలయమే కాకుండా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలో జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ నాయకులు నవీన్, రమేష్, గంగప్రసాద్, నరేందర్ సింగ్. సాయికిరణ్, కౌశిక్, మణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# యోహాన్‌ను సన్మానించిన న్యాయవాదులు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కార్మిక శాఖ అధికారిగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన పల్నాటి యోహాన్ ను ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో కప్పి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయడం జరిగిందని, భవిష్యత్తులో ప్రజా సేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ చీఫ్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్, న్యాయవాదులు మామిడి విక్రం రెడ్డి, శామ్ రతన్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# "విద్యార్థి పోరాటాలతోనే ఇంజనీరింగ్ కోర్సులు సాధించుకున్నాం"

**పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ విశ్వవిద్యాలయంలో విద్యార్థి పోరాటా లతోనే ఇంజనీరింగ్ కోర్సులు సాధించు కున్నామని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ తెలి పారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో నాలుగు ఇంజ నీరింగ్ కోర్సులకు ప్రభుత్వ అను మతించింది, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని, ఇంజనీరింగ్ కోర్సులను మూడో విడత కౌన్సిలింగ్‌లో పెట్టాలని, కోర్సు లకు కావాల్సిన ఫ్యాకల్టీని అందుబాటులో ఉండాలని, మిగతా కోర్సులు కూడా తీసుకు రావాలని, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం సహకరించిన విద్యార్థులకు, మీడియాకు, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రర్లకు, తే.యూ పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆవిష్కరణలతో సమాజానికి మేలు

**గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఆవిష్కరణలతో సమాజానికి మేలు అని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ లో తెలంగాణ ఆవిష్కరణల విభాగం ఆధ్వర్యంలో నూతన ఆవిష్కర్తల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికీ అప్పుడు కొత్తగా వచ్చే ఆవిష్కరణలు సమాజానికి మేలు చేస్తాయని, చదువుతో సంబంధం లేకుండా కుడా కొత్త కొత్త ఆలోచనలతో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయని, వారిని ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఔత్సాహిక విద్యార్థులు వివిధ రకాల ఆవిష్కరణల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, డి.ఎస్.ఓ. గంగకిషన్, విషయ నిపుణులు ఏం. కృష్ణ రెడ్డి, ప్రముఖ ఆవిష్కర్త నరసింహాచారి, సభ్యులు రమేష్, అనూష, సమన్వయకర్త డాక్టర్ ముత్తెన్న, డాక్టర్ ఏ. చంద్రశేఖర్, గ్రంథాలయాధికారి పూర్ణ చందర్ రావు, ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, డాక్టర్ రమేశ్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎన్ఎస్యూఐ మాజీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా సుదీర్ఘకాలం సమర్థవం తంగా విధులు నిర్వహిస్తున్న వంగ చక్రపాణి గురువారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు చక్రపాణిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రామ్ శెట్టి నరేందర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం కళాశాల ప్రిన్సిపల్ గా సేవలందించి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ప్రయోజక తీర్చిదిద్దారని చక్రపాణి సేవలను కొనియాడారు. ప్రతి ఉద్యోగి సమర్థవంతంగా తనను విధులు నిర్వహిస్తున్నాడంటే ఆయన సతీమణి, కుటుంబ సభ్యుల సహకారం ఎంత గానో అవసరమని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం చక్రపాణి శేష జీవితం ఆనందం గా సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విరమణ అనంతరం వారు ఆరోగ్యం పై శ్రద్ధ చూపి, ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు.

# వడ్డేపల్లి పంటపొలాల రహదారి బురదమయం...

**రైతులు, గ్రామస్తుల ఆందోళన...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామ శివారులోని పంటపొలాలకు వెళ్లే రహదారి ప్రస్తుతం మొరం లారీల నిరంతర రాకపోకల కారణంగా పూర్తిగా బురద మయంగా మారి,రైతులు,గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోంది. ఈ బురద రోడ్డు వల్ల పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఆందోళన చెందుతున్నామని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రావడం లేదని వారు వాపోతున్నారు. గ్రామస్తులు, రైతుల కథనం ప్రకారం, గత కొంతకాలంగా ఈ రహదారి గుండా మొరం లారీలు అధిక సంఖ్యలో తిరుగుతున్నాయి. దీని వల్ల రోడ్డు పూర్తిగా కంకర, మట్టి కలిసి బురదగా మారిపోయిందని, వాహనాలు వెళ్లడం అటుంచి, కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని, ముఖ్యంగా వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా తయార వుతోందని,ఈ బురదలో వాహనాలు చిక్కుకుపోవడం,పాదచారులు జారిపడటం వంటి సంఘటనలు నిత్యకృత్య మయ్యాయని రైతులు పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంటల పనులకు వెళ్లాలంటే గంటల తరబడి శ్రమించాల్సి వస్తుందని, అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్నా కూడా తీవ్ర భయాందోళన చెందుతున్నామని వారు తెలిపారు. ఈ సమస్యపై మండల రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి, మొరం లారీల రాకపోకలను నియంత్రించి, రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమస్యపై అధికారులు ఎంత త్వరగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# అంగన్‌వాడీ కేంద్రం నుంచి బియ్యం, పాలు అక్రమ రవాణా...పట్టివేత..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం నుంచి అక్రమంగా బియ్యం,పాలు,బాలామృతం తరలిస్తుండగా కాలనీ యువకులు పట్టుకున్నారు.గత కొంతకాలంగా ఈ అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేకపోవడంతో,యువకులే నిఘా పెట్టి ఈ వ్యవహారాన్ని బయటపెట్టారు.గురువారం ఉదయం సైకిల్‌పై బియ్యం తరలిస్తుండగా పట్టుకొని పోలీసులకు అప్పగించారు.ఈ ఘటన ప్రస్తుతం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంగన్‌వాడీ కేంద్రంపై గత కొంతకాలంగా అనేక ఆరోపణలున్నాయి. కేంద్రాలను పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరి స్తుండటంతో పరిస్థితి అదుపుతప్పింది.అంతేకాకుండా,కేంద్రంలో ఆయా గంగామణికి బదులుగా ఆమె కుటుంబీకులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా కేంద్రాలు నడుస్తున్నప్పటికీ, అధికారులు పట్టించుకోక పోవడంతో స్థానిక యువకులు రంగంలోకి దిగి ఈ అక్రమాలను వెలుగులోకి తెచ్చారు.అంగన్‌వాడీ కేంద్రం నుండి అక్రమంగా తరలిస్తున్న సరుకులను పట్టుకున్న యువకులు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై ఎస్సై ముత్యాల రమా స్పందిస్తూ,కేసు దర్యాప్తులో ఉందని, ఈ విషయానికి సంబంధించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈ సంఘటనతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ లోపం మరోసారి బయటపడింది.

# ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలకు క్రీడా పరికరాల వితరణ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలకు వడ్డేపల్లి గ్రామానికి చెందిన కడారి శ్రీనివాస్ గురువారం క్రీడా పరిక రాలను అందజేశారు.రాబోయే స్వా తంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించు కొని పిల్లలలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొంది ంచాలనే ఉద్దేశంతో ఆయన ఈ వితరణ చేశారు. రూపాయలు ఐదువేల విలువ చేసే ఈ క్రీడా పరికరాలను పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్ కు కడారి శ్రీనివాస్ అందజేశారు. క్రీడల పట్ల విద్యార్థినులలో ఉత్సాహం నింపడానికి కడారి శ్రీనివాస్ చూపిన ఉదారతను పాఠశాల సిబ్బంది అభినందించారు.

# బిసి జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాజకీయాలకు అతీతంగా బిసిలు ఏకం కావాలని త్వరలో గోవాలో నిర్వహించే బిసి మహా సభలను విజయవంతం చేయాలని బోధన్ నియోజక వర్గ అధ్యక్షులు రవీందర్ యాదవ్ కోరారు. గురువారం బిసి జాతీయ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. బీసీలు ఐక్యమత్యంగా ఉండడం ద్వారా పూర్తిస్థాయిలో రాజ్యాధికారాన్ని పొంద వచ్చని అన్నారు. గోవాలో నిర్వహించే మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ పోస్టర్ ల ఆవిష్కరణలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్, రవిశంకర్ గౌడ్ ,జక్కా సంజీవ్ పటేల్, కార్తీక్, సత్యనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



**అధికారులను ఆదేశించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగునీటి సరఫరాను మెరుగు పర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద ఖానాపూర్, కాలూర్ లలో నిర్మిస్తున్న ఈ.ఎల్.ఎస్.ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మైల్ స్టోన్ ప్రకారం నిర్ణీత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనుల ప్రగతి గురించి అధికారులను, కాంట్రాక్ట్ సంస్థ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాప్యానికి తావు లేకుండా ఆయా విభాగాల వారీగా పనులను విభజించుకుని ఏకకాలంలో జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాలూర్ లో ట్యాంక్ నిర్మిస్తున్న ప్రాంతానికి ఆనుకుని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అవసరమైన సామాగ్రిని, సరిపడా సంఖ్యలో కూలీలను వినియోగిస్తూ నిర్విరామంగా పనులు జరిపించాలని, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ఈ.ఈ మురళీమోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
01-08-2025


# "సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం"

**సుప్రీంకోర్టు తీర్పు ఫిరాయింపులపై బీఆర్ఎస్ నిజ స్వరూపం బయటపెట్టింది**

**స్పీకర్ పాత్రను అణగదొక్కడానికి ప్రయత్నించిన కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది**

**రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోడానికి రాజ్యాంగ నిబంధనల వెనుక దాక్కునేందుకు ప్రయత్నించడం విడ్డూరం**

**కేసీఆర్ సీఎంగా ఉన్న కాలంలో రాజకీయ ఫిరాయింపుల సంస్కృతిని ప్రోత్సహించారు**

**ఫిరాయింపు కారణంగా శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా పదవిని కోల్పోయా**

**ఫిరాయింపుల చట్టబద్దానికి, ఉప ఎన్నికలను నివారించడానికి కెసిఆర్.. స్పీకర్ కార్యాలయాన్ని ఉపయోగించారు**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



అధికార కాంగ్రెస్‌కు విధేయత చూపిన 10 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ వెల్ఫేర్) మహ్మద్ అలీ షబ్బీర్ స్వాగతించారు. ఈ తీర్పు స్పీకర్, రాజ్యాంగ అధికారాన్ని స్పష్టంగా నిరూపించడమేనని, బీఆర్ఎస్ ఒకప్పుడు దోపిడీ చేసిన అధికారాలను ఇప్పుడు ప్రశ్నిస్తున్న దాని ముఖంపై చెంపదెబ్బ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో షబ్బీర్ అలీ మాట్లాడుతూ., ఈ తీర్పు మేము ఊహించిందేనని, సుప్రీంకోర్టు స్పీకర్ అధికారాలను స్పష్టంగా సమర్థించిందని, అసెంబ్లీ, న్యాయవ్యవస్థ రెండూ వాటి స్వంత అధికార పరిధి కలిగిన స్వతంత్ర సంస్థలు అని పేర్కొందన్నారు. స్పీకర్ పాత్రను అణగదొక్కడానికి ప్రయత్నించిన కే. టీ. రామారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందని వెల్లడించారు. భారత్ రాష్ట్ర సమితి పార్టీ ద్వంద్వ ప్రమాణాలు, రాజకీయ అవకాశవాదాన్ని ఆయన ఆరోపించారు. తన పాలనలో సామూహిక ఫిరాయింపులను రూపొందించి పదే పదే ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని విస్మరించిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు తన సొంత రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి రాజ్యాంగ నిబంధనల వెనుక దాక్కునేందుకు ప్రయత్నించడం విడ్డూరం అని ఆయన అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తెలంగాణలో రాజకీయ ఫిరాయింపుల సంస్కృతిని ప్రోత్సహించారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. దేశంలో మరే ఇతర నాయకుడు కేసీఆర్ లాగా ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని క్రమపద్ధతిలో బలహీనపరచలేదన్నారు. గత 10 సంవత్సరాలుగా, చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోకుండా కనీసం 43 మంది ఎన్నికైన ప్రతినిధుల ఫిరాయింపులకు ఆయన దోహదపడ్డారని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఎమ్మెల్సీల ఫిరాయింపు కారణంగా నేను శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా నా పదవిని కోల్పోయానని ఆయన అన్నారు. నిర్దిష్ట ఉదాహరణలను ఉటంకిస్తూ తెలంగాణ ఏర్పడిన రోజు జూన్ 2, 2014న ఇద్దరు బీఎస్పీ ఎమ్మెల్యేలు - ఇంద్రకరణ్ రెడ్డి, కోనేరు కోనప్ప టిఆర్ఎస్ లో చేరినప్పుడు ఫిరాయింపుల ఆచారం ప్రారంభమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. తరువాత టిడిపి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పార్టీకి రాజీనామా చేయకుండా మంత్రిగా నియమితులయ్యారని, టిడిపి ఎమ్మెల్యేగా ఉంటూ 14 నెలలకు పైగా ఆ పదవిలో కొనసాగారని, ఇది రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన కాదా అని నిలదీశారు. కెసిఆర్ మొదటి పదవీకాలంలో (2014%-%2018) 4 మంది ఎంపీలు, 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీల ఫిరాయింపును బిఆర్ఎస్ నిర్వహించిందన్నారు. రెండవ పదవీకాలంలో (2018%-%2023) 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 2 టిడిపి ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి ఫిరాయించారని ఇవి ఒకేసారి జరిగిన సంఘటనలు కావని, రెండు పదవీకాలాలలో రెండేళ్ల వ్యవధిలో జరిగాయని మన వివరించారు. ఫిరాయింపులను చట్టబద్ధం చేయడానికి, ఉప ఎన్నికలను నివారించడానికి కెసిఆర్ స్పీకర్ కార్యాలయాన్ని ఉపయోగించారని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగంలో ఇప్పటికే ఉన్న దానిని కోర్టు మరింత బలోపేతం చేసిందని, అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం స్పీకర్‌కు ఉందన్నారు. స్పీకర్ అధికారాలను కోర్టు తగ్గించలేదని, కాలపరిమితితో కూడిన పద్ధతిలో త్వరిత చర్య తీసుకోవాలని ఆదేశించిందని ఆయన నొక్కి చెప్పారు. సందేశం స్పష్టంగా ఉంది.. రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకూడదు లేదా స్తంభింపజేయకూడదు అని ఆయన అన్నారు. స్పీకర్ అధికారాన్ని అప్రతిష్టపాలు చేయడానికి టిఆర్ఎస్ చేసిన ప్రయత్నం తిప్పికొట్టిందని షబ్బీర్ అలీ అన్నారు. ఈ తీర్పు టిఆర్ఎస్ కపటత్వాన్ని బహిర్గతం చేయడమే కాకుండా రాజ్యాంగ ప్రక్రియలపై ప్రజల విశ్వాసాన్ని కూడా పునరుద్ధరించిందన్నారు. ఒకప్పుడు ఫిరాయింపులను చట్టబద్ధం చేయడానికి స్పీకర్ కార్యాలయాన్ని ఉపయోగించిన కేసీఆర్ ఇప్పుడు అదే సంస్థను ప్రశ్నిస్తున్నారన్నారు. ఆ వైరుధ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిందని ఆయన గుర్తు చేశారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని దుబ్బ ప్రాంతంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి పరిశీలించారు. పనులు మందకొడిగా సాగడం పట్ల కలెక్టర్ గుత్తేదార్లను నిలదీశారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని, పైప్ లైన్ విస్తరణతో పాటు నల్లా కనెక్షన్ల నూతన పైప్ లైన్ పనులను కూడా ఏకకాలంలో సమాంతరంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖలీల్ వాడి, అహ్మదిబజార్ సమీకృత వెజ్-నాన్వెజ్ మార్కెట్ యార్డులను కలెక్టర్ సందర్శించి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడువు లోపు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని అన్నారు. ఏ చిన్న పని కూడా పెండింగ్ లో ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత గంజ్ ను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆక్రమణల వల్ల ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి కలెక్టర్ దృష్టికి తేగా, తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నాగారంలోని రాజీవ్ గృహకల్ప భవన సముదాయాలను పరిశీలించారు. లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా అవసరమైన మరమ్మతులు చేయించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఆకతాయిలు, అసాంఘిక శక్తులను నిలువరించేందుకు వీలుగా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బయో మైనింగ్ సులభం అవుతుందని అన్నారు. మరింత పెద్ద మొత్తంలో కంపోస్ట్ తయారీ కోసం అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ఈ.ఈ మురళీమోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అన్ని రకాల సేవలు అందిస్తూ సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి

**జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**బస్తీ దవాఖాన, పాఠశాల ఆకస్మిక తనిఖీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణ పరిధిలోని ఖానాపూర్ కమ్యునిటీ హాల్ లో కొనసాగుతున్న బస్తీ దవాఖానాను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్సల కోసం వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. ఆసుపత్రిలో అందు బాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పీ.హెచ్.సీ తరహాలోనే అన్ని రకాల సేవలు అందిస్తూ సరిపడా ఔషధాలు ఉండేలా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించిన వ్యర్థాలను రోజువారీగా సేకరిస్తూ నిర్దేశిత ప్రాంతంలో డిస్పోజ్ చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇన్సినరేటర్ జిల్లాలో అందుబాటులో ఉన్నందున బయో వేస్టేజ్ ప్రక్రియ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ కాలూర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి, మధ్యాహ మద్యాహ్న భోజనం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. మెనూలో పొందుపర్చిన విధంగా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని హెచ్.ఎంకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ఈ.ఈ మురళీమోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రానాకలాన్ గ్రామ దేవాలయాల్లో చోరీ.. బంగారం,వెండి,నగదు అపహరణ..






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రానా కలాన్ గ్రామ శివారులో బుధవారం అర్ధ రాత్రి గుర్తు తెలియని దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామంలోని మూడు దేవాల యాలను లక్ష్యంగా చేసు కొని చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో శివాలయం,పెద్దమ్మతల్లి గుడి, మత్తేడమ్మ గుడి బంగారం, వెండి ఆభర ణాలు, నగదు అపహరణకు గుర య్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దొంగలు ముందుగా శివాలయం తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.అక్కడి హుండీని పగులగొట్టి సుమారు రూ.1500 రూపాయల నగదును దొంగలించారు. ఆ తరువాత, పెద్దమ్మతల్లి గుడిలోకి చొరబడి ఒక మాసం బంగారంతో పాటు రెండు మాసాల వెండి మట్టెలను ఎత్తుకెళ్లారు. అదే విధంగా, మత్తేడమ్మ గుడి తాళాలు కూడా పగులగొట్టి ఒక మాసం బంగారం, రెండు మాసాల వెండి మట్టెలను దొంగలించినట్లు పోలీసులు తెలిపారు.అయితే,దొంగలు మహాలక్ష్మి మందిరం, తుల్జా భవాని మందిరాల్లో కూడా చోరీకి ప్రయత్నించినప్పటికీ, అక్కడ ఎలాంటి బంగారం, నగదు దొరకక పోవడంతో దొంగతనం జరగలేదని ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు. ఈ ఘటనపై రానాకలాన్ శివాలయం పూజారి జంగం సాంబప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల రమ వెల్లడించారు. దొంగలను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఆమె తెలిపారు.గ్రామంలోని దేవాలయాల్లో చోరీ జరగడం పట్ల స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమోషన్ కౌన్సిలింగ్ లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ అమలు చేయాలి

**మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్మల సురేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయుల ప్రమోషన్లు కౌన్సిలింగ్ లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సిల్మల సురేష్, జాతీయ ఉపాధ్యక్షులు తెడ్డు గంగారం, జిల్లా అధ్యక్షుడు నూతపల్లి మారుతి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణలో ఏ, బి, సి మూడు గ్రూపులు ప్రకారంగా నియమ నిబంధనలకు అనుకూలంగా రోస్టర్ పాయింట్ ను పాటిస్తూ ఉపాధ్యాయుల ప్రమోషన్లను పారదర్శకంగా నిర్వహించాలని డిఇఓ ను కోరారు. ప్రమోషన్లలో వర్గీకరణ అమలు చేయడం వల్ల ఎస్సీలలోని అట్టడుగు సమాజానికి సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల ప్రకారము ప్రమోషన్లు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీనివాస్, గద్దల రమేష్, శంకర్, ప్రవీణ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సమస్యలపై విద్యార్థుల వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మధుమలంచ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని బోధన్ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేవని అందువల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ఉర్దూ, హిందీ భాషలు బోధించడానికి ఉపాధ్యాయులు లేరని అన్నారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యలో తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 10వ తరగతిలో చదువుతున్న విద్యార్థులకు ఉర్దూ , హిందీ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యాబోధన కుంటుపడిందన్నారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నేత జనైద్ అహ్మద్ ఖలీల్ విద్యార్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మేలు జరిగే విధంగా వెంటనే సమస్యల ను పరిష్కరించాలని కోరారు.

## సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ రూరల్

జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మోపాల్ మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాగా ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డు పై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్ని ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
01-08-2025


# "అంతర్జాతీయ క్రీడాకారులను పూర్తిగా తీసుకొని రాణించాలి"





**జిల్లా యువజన క్రీడల ( ఎఫ్ ఏ సి ) అధికారి పవన్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎంతోమంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, వారిని పూర్తిగా తీసుకొని ఈ తరం క్రీడాకారులు ఆ స్థాయి దిశగా కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారి ( ఎఫ్ ఏ సి) బి. పవన్ కుమార్ సూచించారు. నిజామాబాద్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో గల జూడో హాల్లో నిర్వహించిన సబ్ జూనియర్, కేడెట్ విభాగాల బాల బాలికల ఎంపికల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాను క్రీడ రంగంలో పూర్వ వైభవంగా తెచ్చే దిశగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. దీనికోసం వ్యాయామ ఉపాధ్యాయులు, శిక్షకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంతేకాకుండా క్రీడాకారులు సైతం అంకితభావంతో కృషి చేస్తూ పట్టుదలతో, సాధించాలనే లక్ష్యంతో ముందు కెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా జూడో అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. అభినవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 300 మందికి పైగా బాల బాలికలు పాల్గొన్నారు. వారిని ఆయా కేటగిరీలలో విభజించి పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టులో వరంగల్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు అనిత, శ్యామల, వికాస్, శ్రీకాంత్, నవీన్, మానస, బిందు తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ స్వయంభూ శివాలయంలో దొంగతనం..

**ఇద్దరు నిందితుల అరెస్ట్...**





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో ఉన్న స్వయంభూ శివాలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు నగదు, నిర్మాణ సామాగ్రిని ఎత్తుకెళ్లినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ చోరీ దృశ్యాలు ఆలయంలోని సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో, పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఈ ఆలయంలో స్వయంభూ శివలింగాలు,నందిశ్వర విగ్రహాల వద్ద భక్తులు సమర్పించిన నగదుతో పాటు చెల్లించుకొన్న ముడుపులు,నిర్మాణ పనులకు సంబంధించిన సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లారు. ఆలయ నిర్వాహకులు వెంటనే ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు,చోరీకి పాల్పడిన ఇద్దరు అనుమానిత నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు జరుగుతోంది.

# ఎడపల్లి మండలానికి 15.5లక్షల ఎంపీ నిధుల మంజూరు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలానికి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు మొత్తం రూ. 15.50 లక్షలు కేటాయించారు. ఎడపల్లిలోని రజక సంఘం భవన నిర్మాణానికి రూ. 3.50 లక్షలు,ధర్మారంలోని అంబేద్కర్ భవనం కోసం రూ. 3 లక్షలు, ఠాణాకలాన్ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు రూ. 3లక్షలు, జైతాపూర్‌లోని మహాలక్ష్మి మందిరం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 3 లక్షలు, ఎడపల్లిలోని గంగమ్మ తల్లి మందిరం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, మరియు ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. వీటికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలు శుక్రవారం అందజేయబడతాయని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భూమి రిజిస్ట్రేషన్ పై అనుమానాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం బండారు పల్లి గ్రామానికి చెందిన బంజే మాదాబాయి తన భూమి తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతిపత్రం అందజేశారు. బండారుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 2/అ/1 లో గల 15 గుంటల భూమి తన భర్త విట్ఠల్ మరణించిన తరువాత తన పేరుపైన పట్టా అయిందని వివరించారు. బుధవారం గ్రామానికి వచ్చి తాసిల్దార్ కొన్ని కాగితాలపై తన సంతకాలు తీసుకొని వెళ్లారని సబ్ కలెక్టర్ కి విన్నవించారు. తన పేరుపై ఉన్న పట్టా భూమి విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని తనకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కు వివరించారు. తన అనుమతి లేకుండా కొందరు తన భూమిని స్వాధీనం చేసుకోవాలనుకుంటున్నరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు.

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం



సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ ల నుంచి మంత్రి పొంగులేటి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు ఎటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ప్రశిక్షణ శిబిరంలో కొండా గోపి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న మండల అధ్యక్షులు ప్రశిక్షణ శిబిరం జూలై 31 వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ వరంగల్లో చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మరియు మిగతా మండల అధ్యక్షులు. సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు. సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు.

# బొప్పారంలో రేషన్ కార్డులు పంపిణీ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం బొప్పారం గ్రామపంచాయతీ కార్యాలయంలో చింతకాని మండల బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు , గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆకుల రేణుక , గ్రామ రేషన్ డీలర్ తడికమ్మల రామకృష్ణ ఆధ్వర్యంలో రేషన్ కార్డుల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతకాని మండల అధ్యక్షులు చిర్రా ఉపేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ చింతకాని మండల ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మత్కేపల్లిలో కొత్త రేషన్ కార్డు కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మత్కేపల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు,గ్రామ సెక్రెటరీ శివరామకృష్ణా రెడ్డి ,సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు,తిరుపతి కొండలరావు, వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్,నర్సంశెట్టి శ్రీనివాసరావు,గోద వెంకన్న, సంకెళ్ల పాపారావు,మిరియాల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ప్రజా ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్**




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల నాగిలిగొండ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్ మాట్లాడుతూ పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి, 10 సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇండ్లు కోసం ఆశగా ఎదురు చూస్తున్న వారి ఆశలను కోరికలను ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత , మాజీ సర్పంచ్ జమ్మల కృష్ణారెడ్డి, కోశాధికారి పంది మురళి, పంది చిన్న కృష్ణయ్య మరియు చింతకానిసహకార సంఘం అధ్యక్షుడు కొండపల్లి శేఖర్ రెడ్డి మరియు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పంది ఉపేంద్రమ్మ, షేక్ మోదిన్బి, కోసూరి నిర్మల, కర్ని వెంకటి, అరికోట్ల అన్నమ్మ, బజ్జూరి శైలజ మరియు సుతారి మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జగన్నాథపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. కోప్పూరి వెంకటేశ్వర్లు కి 60 వేల రూపాయలు అందజేయడం జరిగినది. పిట్టల నరేష్ కి 24 వేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందెల నాగర్జున, మహిళా అధ్యక్షురాలు ఆత్మ కమిటీ డైరెక్టర్ తోటకూరి ప్రగతి. తోటకూరి హరీష్, పన్నీరు పుల్లయ్య, బండారుపల్లి వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యరమాల ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు వజ్రాల వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సైదా, కాసిమాల గోపి,పిట్టల వెంకటేష్, కొత్తపెల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మత్కేపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీనివాస రైస్ మిల్ ఎండి సయ్యద్ రఫీ వారి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో నిరుపేదలైన పెనుగొండ నారాయణకు 10,000 రూపాయలు ,గరుపాకుల నాగులకు 10,000 రూపాయలు వారికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో కంచం కోటేశ్వరరావు, బండి రామ్మూర్తి ,నర్సింశెట్టి కోటేశ్వరరావు, గరుపాకుల జిల్లారావు,బండి అప్పారావు, గోద ప్రసాద్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు .

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# తిప్పారం తాండా విద్యార్థుల విద్యా కష్టాలు.. వర్షంలో ఎడ్లబండిపై స్కూలుకు...



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని తిప్పారం తాండా విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న కష్టాలు గురువారం తీవ్ర చర్చనీయాంశ మయ్యాయి. విద్యా ర్థులకు రవాణా సౌకర్యం లేక పోవడంతో వారు ప్రతిరోజూ పడుతున్న ఇబ్బందు లపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం, ప్రతి కిలోమీటరు పరిధిలో పాఠశాల ఉండాలి లేదా ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించాలి. అయితే, తిప్పారం తాండా నుండి తిప్పారం యూపీఎస్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఎటువంటి రవాణా సౌకర్యం అందుబాటులో లేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో చిన్నపిల్లలు ప్రతిరోజు కాలినడకన పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దారిలో ఎవరైనా తోడుంటేనే వారు పాఠశాలకు చేరుకోగలుగుతున్నారని గ్రామస్తులు తెలిపారు. గురువారం ఉదయం కురిసిన వర్షం ఈ విద్యార్థుల కష్టాలను మరింత పెంచింది. గొడుగులతో ఎడ్ల బండిపై పాఠశాలకు ప్రయాణించడం వారి దీనస్థితికి నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. పాఠశాలకు చేరుకోవడానికి వారు పడుతున్న కష్టాలు, విద్య ప్రాముఖ్యతను వారు ఎంతగా విలువ ఇస్తున్నారో స్పష్టం చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారులు గుర్తించి, చిన్నారులకు సరైన రవాణా సౌకర్యాలను తక్షణమే కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు జోరుగా మొదలైన శంకుస్థాపన కార్యక్రమాలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగిలిగొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇందిరమ్మ మహిళకు ఈరోజు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాలు జరిగినవి. ఈ సందర్భంగా పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు వెంటనే శంకుస్థాపన కార్యక్రమాలు పూర్తి చేసుకొని నిర్మాణ పనులను వేగంగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తదుగుణంగా భట్టి విక్రమార్క అధికారులతో మాట్లాడి బిల్లులు కూడా వెనువెంటనే మాట్లాడతారని నిర్మాణంలో ఏమరపాటు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జమ్ముల. కృష్ణారెడ్డి పంచాయతీ సెక్రెటరీ కవిత ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, పంది చిన్న కృష్ణయ్య, చాట్ల చంద్రం , సిపిఐ గ్రామ శాఖ సెక్రెటరీ చాట్ల రమేష్, చాట్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలను సీజ్ చేయాలి...

## విద్యార్థి సంఘాల నాయకుల ధర్నా...




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్వాడ పట్టణంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థను రద్దు చేయాలి. ఈ సందర్భంగా పి డి ఎస్ యు (ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ విద్యాశాఖ నుండి అనుమతులు పొందకుండా బాన్సువాడలో శ్రీచైతన్య పాఠశాల నడిపిస్తుండ దంతో గురువారం నాడు విద్యార్థి సంఘాలతరుపున పాఠశాలకి వెళ్లి ధర్నా చేయడం జరిగింది..ఇదే సందర్భంలో పాఠశాల ఇంచార్జ్ మేడం ని ప్రశ్నించగా ఇది శ్రీచైతన్య పాఠశాల కాదు కేవలం ట్యూషన్ సెంటర్ అని అర్ధరాహితమైన సమాధానాలు ఇస్తున్నారు .ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా నడుస్తున్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలును తక్షణమే విద్యాశాఖ అధికారులు సీజ్చేయవలసిందిగా డీఈఓ ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది.!మళ్లీ ఒక్కసారి బ్యాన్స్ వాడాలో విద్యార్థులను, తల్లిదండ్రులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థ వారు....! ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలకు పూనుకొని పాఠశాలలను మూసివేయకుంటే.ఎలాంటి అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలతో విద్యాశాఖ అధికారులు మమేకమైనరాని అనుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల విద్యార్థుల ఒక్క సంవత్సరాకాలభవిష్యత్వర్థం అవుతుందని ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థి సంఘాలు విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడి చేయవలసి ఉంటుందని, ఈ సందర్భంగా హెచ్చరి స్తున్నాం...ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు పుట్ట భాస్కర్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, పి డి ఎస్ యు (ఎస్ )డివిజన్ నాయకులు ఎన్. సాయిబాబా, శివకుమార్, ఎండి. ఫాజల్, అబ్దుల్ హాకిమ్, ప్రశాంత్, నిఖిల్, మేఘనత్, నవీన్ టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు గణేష్, వేణు గౌడ్, టి ఎస్ పి నాయకులు రవీందర్ గౌడ్, మహేష్, జీవన్ తోపాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ' షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ

## పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణకేంద్రంలోనితన నివాసం వద్దజరిగినకార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలం, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 99 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు వివరించారు. లబ్ధిదారుల వివరాలు బాన్సువాడ పట్టణం మరియు గ్రామీణ మండలం 46 మంది లబ్ధిదారులకు రూ.46,05,336/-.బీర్కూర్మండలం 30మంది లబ్ధిదారులకు రూ. 30,03,480/-. నసరుల్లా బాద్మండలం 23మంది లబ్ధిదారులకు రూ.23,02,668/. మంజూరు అయినట్లు అయిన వివరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్ తో పాటు బాన్సువాడ గ్రామీణ నసురుల్లాబాద్, బీర్కూర్, మండలాల ప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రూ.100 కోసం తోటి కార్మికుడి హత్య..!



అప్పు ఇచ్చిన 300 రూపాయల నుంచి మరో 100 రూపాయలు రావాల్సి ఉండగా కార్మికుల మధ్య జరిగిన వివాదం ముదిరి తోటి కార్మికుడిని మద్యం మత్తులో ఇనుప రాడ్తో కొట్టి చంపిన సంఘటన బుధవారం రాత్రి పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ టౌన్ షిప్లో జరిగింది. గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం% ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్షిప్లో గృహ నిర్మాణ పనుల్లో పని చేస్తున్న వినోద్ బాబూజీ (44) అనే కార్మికుడు సంఘటనలో మృతి చెందాడని తెలిపారు. మహారాష్ట్ర చంద్రాపూర్కు చెందిన వినోద్ బాబుజీతో పాటు మనోజ్ దివాకర్, మరో నలుగురు కార్మికులు కలిసి ఒకే షెడ్డులో ఉంటున్నారు. మనోజ్ దివాకర్ అనే కార్మికుడు తోటి కార్మికునికి 300 రూపాయలు కొద్ది రోజుల క్రితం అప్పు ఇవ్వగా 200 రూపాయలు చెల్లించాడని, మరో 100 రూపాయల కోసం బుధవారం రాత్రి తాగిన మత్తులో వివాదం జరిగింది. వినోద్ బాబూజీ పడుకొని ఉండగా, మనోజ్ దివాకర్ ఇనుప రాడ్తో కొట్టడంతో నిద్రలోనే స్పృహ తప్పిపోయాడు. గురువారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో తోటి కార్మికుడు లేవకపోవడంతో కార్మికులు వచ్చి చూడగా పడిపోయి ఉండటంతో వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయంలో దాడికి పాల్పడిన మనోజ్ దివాకర్పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బీజేపీ నాయకుడు పైడి ఎల్లారెడ్డి దిష్టిబొమ్మ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద బుధవారం నాడు బంజారా జేఏసీ గిరిజన నాయకులు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీసీ, ఎస్టీల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు జేఏసీ గిరిజన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాయితీ లాభనా లను బీసీల నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలని పైడి ఎల్లారెడ్డి బీజేపీ కేంద్ర మంత్రులతో కలిసి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది అమాయకమైన ఎస్టీ గిరిజనుల కడుపు మీద కొట్టడమేనని, దురుద్దేశపూర్వకమైన చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి చిల్లర పనులు మానుకోవాలని గాంధారి మండల జేఏసీ గిరిజన నాయకులు పైడి ఎల్లారెడ్డిని హెచ్చరించారు. లేనియెడల తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు నేనావత్ మోజిరామ్, భాగ్య నాయక్, జిల్లా అధ్యక్షులు బాదావత్ ప్రేమ్ దాస్, ప్రధాన కార్యదర్శి దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చేబ్రోలు వీర కుమారికి నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ప్రజా పక్షం ఖమ్మం టౌన్ రిపోర్టర్ చేబ్రోలు ఇంద్రసేన భార్య చేబ్రోలు వీరకుమారి దశ దినఖర్మ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖర్జున్ రావు, శివరామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు కార్యదర్శి మడిపల్లి లక్ష్మణ్ ఇటికల రామకృష్ణ, మండల నాయకులు పదిమల వెంకటనరసయ్య, తాళ్లపల్లి అజయ్ ఉన్నారు.

# వార్డు అధికారులతో పారిశుధ్య నివారణ పై సమీక్షా సమావేశం

## నిర్వహించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులతో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ ుసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. సమావేశంలో వార్డు అధికారులతో మాట్లాడుతూ వార్డులలో డ్రైనేజీ వ్యవస్థలను క్రమం తప్పకుండా శుభ్రపరచడం చాలా ముఖ్యం. ఇదిమురికి, వ్యర్థాలు ఇతర అడ్డంకులు పేరుకు పోకుండా నిరోధిస్తుంది. తద్వారా అధిక వర్షపాతం ద్వారా వచ్చే నీరు సాఫీగా ప్రవహించేలా చేస్తుంది. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొనే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసు కోండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ కమిషనర్,వార్డు అధికారులు, పట్టణ నాయకులు, మాజీప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

# అటవీ భూములను కాపాడాలి

## గిరిజన పోరాట సమితి డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి,

గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో అక్రమణలకు గురవుతున్న అటవీ భూములను పరిరక్షించాలని గిరిజన పోరాట సమితి మోజిరామ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో వేలాది ఎకరాల అటవీ భూమి ఉందని, అయితే కొంత మంది వ్యక్తులు ఈ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. ఈ ఆక్రమణలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను త్వరలో జిల్లా కలెక్టర్కు పంపిస్తామని మోజిరామ్ నాయక్ తెలిపారు. అటవీ సంపదను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# నర్ర సాయిలు వారి అనుచరులను వెంటనే రిమాండ్ చేయాలి

## అంబేద్కర్ సంఘాల నాయకుల డిమాండ్...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతిని అదే గ్రామానికి చెందిన నర్ర సాయిలు పెళ్లి చేసుకొని అన్యాయం చేసిన నర్ర సాయిలు ను అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలని, జ్యోతికి న్యాయం చేయాలని, జ్యోతి వారి కుటుంబ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, అమ్మాయికి ఆమె కొడుకుకు తగిన న్యాయం జరిగేవిధంగా బాన్సువాడ డి.ఎస్.పి చర్యలు తీసుకోవాలని గురువారం నాడు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు బంగారు మైసయ్య, బిచ్కుంద ప్రశాంత్ కుమార్, మన్నే చిన్న సాయిలు, బాలరాజ్, సాయిలు, మల్లూరు సాయిలు తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

# తిప్పారం తాండాకు చెందిన సచిన్కు ఎంసెట్లో ర్యాంక్ వర్ధమాన్ లోఈసిఈ సీటు



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని తిప్పారం తాండాకు చెందిన హరియాల బిషన్ లాల్ కుమారుడు సచిన్, ఇటీవల వెలువడిన ఇ ఏ పిసెట్ (గతంలో ఎంసెట్) పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 11వేల వ ర్యాంకును సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సచిన్ ఇంటర్మీడియట్లో 981 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు. ఎంసెట్ కౌన్సెలింగ్లో భాగంగా సచిన్కు వర్ధమాన్ కాలేజీలో (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) సీటు లభించినట్లు తెలిపారు.సచిన్ సాధించిన ఈ విజయాన్ని పురస్కరించుకుని తిప్పారం తాండా గ్రామ పంచాయతీ యువకులు, పెద్దలు అతడిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బిషన్ నాయక్, ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, సాయిమాల్, రామ్ చంద్, తాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 01-08-2025



# భువనగిరి పట్టణ అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## భువనగిరి మార్కెట్ యార్డ్ కమిటీ ప్రభుత్వ భూమి కబ్జాలపై విచారణ జరిపిస్తా!

- అంబేద్కర్ చౌరస్తాను జంక్షన్ గా మార్చి సుందరీకరణ పనులను చేపట్టి నగరంగా మారుస్తా
- ప్రభుత్వ డబుల్ బెడ్ రూం గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తా
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అతి త్వరలో ప్రారంభిస్తా, నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర మంత్రుల సహకారం తీసుకుంటా
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి ప్రతినిధి

రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రాష్ట్ర అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రభుత్వం నిధులతో నియోజకవర్గానికి, ఆర్థిక సామి సామాజిక అభివృద్ధి కోసం కాకుండా భవిష్యత్ తరాల అవసరాలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గురువారం పట్టణ శివారులోని సింగ మగుణలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ టైమ్స్ ఆఫ్ వార్త పత్రికలో భువనగిరి మార్కెట్ కమిటీ గంజ్ యార్డులో కబ్జాల గురవుతున్న 3 ఎకరాల 24 గుంటల ప్రభుత్వ భూమి కబ్జాలు అను శీర్షికపై ప్రచురితమైన వార్త పై స్పందిస్తూ, వాటిపై వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులతో సమగ్ర విచారణ జరిపి పటిష్టమైన చర్యలు జరిపి ప్రభుత్వ భూమిని రక్షిస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతేగాక నిర్మాణాల దస్తావేజులను, లింకు దస్తావేజులను వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శితో నోటీసులు ఇపించ్చి పరిశీలిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణాభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రుల ఆర్థిక సహాయాలు తీసుకొని అద్భుతంగా అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే వివరించారు. అంతేగాక తమ ప్రాంత ప్రజలు కితనాలపై సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమె దూరంలో ఉండటంతో వారి ఆర్థిక సామాజిక సాంస్కృతికాబికాభివృద్ధి సాధించలేకపోయారని వారి ఆకాంక్షలను పేచేందుకే నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే తన ప్రథమ అధ్యాయమని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. తన నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తానని, అంతేగాక తన నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం పోచంపల్లి వలిగొండ, కాలేజీ హాస్టల్ లో నిర్మాణాలతో పాటు భువనగిరి జిల్లా కేంద్రంలో యాదాద్రి డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో 10 ఎకరాల సువిశాల స్థలంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పత్రిక సమావేశంలో వివరించారు. తన నియోజకవర్గ వ్యాప్తంగా లో విద్యుత్ ఓల్టేజ్ సమస్య ను పరిష్కరించేందుకు 42 కోట్లు రూపాయలతో స్టాక్ డంప్ యార్డు(గోదాం) ను గూడూరులో ఏర్పాటు చేయనున్నామని ఎమ్మెల్యే వివరించారు, దీంతో 132 కెవి/33 కే వి విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలను చేపట్టనున్నానని ఎమ్మెల్యే వివరించారు.

### మాజీ మంత్రి హరీష్ రావు మతి భ్రమించి మాట్లాడినట్టు కనిపించింది

10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గురుకులాల హాస్టళ్లను ఎందుకు ఆధునికరించలేదని కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, విద్యార్థులు ఆధునిక సౌకర్యాలు మధ్య విద్యను అభశిస్తున్నారని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. అంతేగాక అలంపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు సౌకర్యాల కోసం పాదయాత్ర నిర్వహించడం, ఈ విషయాన్ని సాకుతో చూపి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనానం చేసేందుకు కుట్ర పనిదని ఆయన విమర్శించారు. గత 15 సంవత్సరాలుగా గురుకులాల విద్యార్థిని విద్యార్థుల కోసం ఎటువంటి నిధులను కేటాయించకుండా అస్తవ్యస్తం లో నెలకొన్న గురుకులాలను తమ ప్రజా పాలన ప్రభుత్వం ఆధునీకరించి వారికి కావలసిన వసతులను కల్పిస్తున్నామని, అంతేగాక ఆయా జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు గురుకులాలలో రాత్రిపూట నిద్ర కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులతో మమేకమవుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ఆధునికరించేందుకు రెండు కోట్ల రూపాయల నిధులను కేటాయించానాని వివరించారు. కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42% రిజర్వేషన్లు ప్రకటించామని సాధించేందుకు ఈనెల లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పర్యటనలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు,జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అవేస్ చిస్తి,సంవిధాన కోఆర్డినేటర్, పోతన ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భలే జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మజహర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగా ప్రవీణ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ కమిషనర్, భువనగిరి తహసిల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ అశోక్, ఏవో పరమాత్మల సేవలు మరువలేనివి





### ఉద్యోగుల సేవలు చిరస్మరణీయంగా ఉండాలి

### డిఆర్ డిఎ జిల్లా అధికారి కౌసల్యా దేవి

వరంగల్, జూలై31, టైమ్స్ ఆఫ్ వార్త:

ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటాయని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశ మందిరంలో పదవి విరమణ పొందిన డిఆర్డిఏ ఏవో పరమాత్మ, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గడ్డి అశోక్ లతోపాటు జిల్లా నుండి బదిలీపై వెళ్లిన నలుగురు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లను, 11 మంది ఏపీఎం లకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్యా దేవి ముఖ్య అతిథిగా పాల్గొని, అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో కలిసి, పూలమాలలు, శాలువులతో ఘనంగా సత్కరించి, మెమోటోలను అందజేశారు. పదవి విరమణ పొందిన ఏవో పరమాత్మ, సిసి అశోక్ లు ఆయురారోగ్యాలను కలిగి ఉండి, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. వీరిరువురు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీడి రేణుకాదేవి, డిఆర్డిఎ సూపర్డెంట్ భవాని, కార్యక్రమ నిర్వాహకులు రమేష్, గోలి కొమరయ్య, కుమార్, రవి, ధర్మేందర్, సుధాకర్, విజయ్, సన్మాన గ్రహీతలు డిపిఎంలు దయాకర్, అనిత, సరిత, నీలవేణి లతోపాటు డీపీఎంలు రేవతి, దాసు, అనిల్, వరలక్ష్మి, శంకర్, వివిధ మండలాల ఏపిఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్‌లో వన మహోత్సవం..

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్



తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, జిల్లా న్యాయాధికారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బాలుర వసతి గృహంలో నీటీ ఎద్దడి ఉందని హాస్టల్ వార్డెన్ తెలిపారు.అసిస్టెంట్ ఇంజనీర్ మిషన్ భగీ రథ భిక్కనూరు మండలం అట్టి సమస్యను అత్యంత ప్రధాన సమస్య గా గుర్తించి నీటి వసతి కల్పించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కళాశాలలో జియో ఇన్ఫర్మేషన్ విద్యార్థులు ఒక గ్రామాన్ని పూర్తిగా వార్డులను జియో రిఫరెన్సింగ్ చేసి ప్రాజెక్టు వర్క్ ని కలెక్టర్ చూపగా వారిని అభినందించారు.మరియు కళాశాల నందు ఏర్పాటుచేసిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ సంబంధించిన పనులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో సంభాషించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.మొక్కలు నాటడానికి సహకరించిన ప్రొఫెసర్లను షలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మహాత్మా గాంధీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కామారెడ్డి,తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్, ఎమ్మార్వో సునీత,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి , వివిధ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

# 3 నెలల్లో తేల్చండి..

మొదటి పేజీ తరువాయి)..

కల్వకుంట్ల సంజరు, బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజరు కుమార్, కాలె యాదయ్య, బండ్ల కష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరెకపూడి గాంధీపై పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లు దాఖలైన తరువాత దాదాపు ఏడు నెలల్లో తొమ్మిది సార్లు సుప్రీంకోర్టు విచారణ జరిపింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి ముందు నుంచి ఈ పిటిషన్లపై విచారణ చేపట్టగా, పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు ఆర్యమ సుందరం, దామా శేషాద్రి నాయుడు, మోహిత్ రావు, స్పీకర్, ప్రతివాదుల తరపు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహిత్గి, అభిషేక్ మను సింఘ్వి, రవి శంకర్ జంధ్యాల, గౌరవ్ అగర్వాల్, నిరంజన్ రెడ్డి పలువురు వాదనలు వినిపించారు. కాగా%ూ% సుదీర్ఘ వాదనల తరువాత ఈ ఏడాది ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం గురువారం 74 పేజీల తీర్పును వెలువరించింది. ఈ కేసులో స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయడంలో వైఫల్యం రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ లక్ష్యాన్నే నీరుగార్చుతుందని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి అన్నారు. రాజకీయ ఫిరాయింపులను అరికట్టకపోతే, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని పేర్కొన్నారు. 'ఇప్పుడు మేం ఏ ఆదేశాలు జారీ చేయకపోతే 'ఆపరేషన్ సక్సెస్ –పెషెంట్ డైడ్' అన్నట్టుగా ఉంటుంది. ఇది స్పీకర్ ప్రస్తుత తీరును పునరావృతం చేయడానికి దోహదపడ్డట్టే' అని సీజేఐ అభిప్రాయపడ్డారు. పదో షెడ్యూల్ కింద స్పీకర్ ట్రిబ్యూనల్‌గా పని చేస్తున్నప్పటికీ, ఎటువంటి 'కానిస్టిట్యూషనల్ ఇమ్యూనిటీ'ని పొందలేరని స్పష్టం చేశారు. అలాగే అనర్హత పిటిషన్లను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణను పొడగించడానికి అనుమతించవద్దని స్పీకర్‌ను ధర్మాసనం ఆదేశించింది. ఇక స్పీకర్‌లు అనర్హత పిటిషన్లను ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచే పరిస్థితిని రాజ్యాంగ ధర్మాసనం ఊహించి ఉండకపోవచ్చన్నారు. అంతేకాకుండా అనర్హత పిటిషన్లను స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయించాలని కీషమ్ మేఘచంద్ర సింఘ్ కేసులో ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. శివసేన, ఎన్‌సీపీ ఎమ్మెల్యేల ఫిరాయింపుల పిటిషన్లను నిర్ణీత సమయంలోగా నిర్ణయించాలని మహారాష్ట్ర స్పీకర్‌కు జారీ చేసిన ఆదేశాలను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుందని సీజేఐ తీర్పులో పొందుపరిచారు. ఇక కోర్టులే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలన్న బీఆర్‌ఎస్ అభ్యర్థలను ప్రస్తావిస్తూ కిహాటో హాల్లోహన్, సుభాష్ దేశారు కేసుల్లో పూర్వాపరాలను పరిగణనలోకి తీసుకుంటూ, న్యాయస్థానాలే అనర్హత వేటు వేయాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని తోసిపుచ్చుతున్నట్టు స్పష్టం చేశారు.

### పార్లమెంట్ పున:పరిశీలించాలి

అనర్హత విషయంలో స్పీకర్ నిర్ణయాధికారాన్ని పార్లమెంట్ పున: పరిశీలించాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. తీర్పు ఆరంభంలో రాజ్యాంగంలోని 52వ సవరణలో భాగంగా తెచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టం(యాంటి డిఫెక్షన్ లా)లోని అంశాలు, అభ్యంతరాలను సీజేఐ ప్రస్తావించారు. 'రాజకీయ ఫిరాయింపులు జాతీయ ఆందోళనకు సంబంధించిన అంశం. దీనిని ఎదుర్కోకపోతే%ూ% మన ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది' అని అన్నారు. న్యాయస్థానాల్లో ఆలస్యం,




అసెంబ్లీ పదవి కాలం ముగిసేలోపు అనర్హత పిటిషన్లపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేందుకే స్పీకర్‌కు నిర్ణయాధికారం ఇచ్చినట్టు అభిప్రాయపడ్డారు.
అయితే అనర్హత పిటిషన్లను నిర్ణయించడానికి స్పీకర్/చైర్మెన్‌కు అప్పగించే ప్రస్తుత యంత్రాంగం.. రాజకీయ ఫిరాయింపుల ముప్పును అరికట్టడానికి అనుకూలంగా ఉందో లేదో పున: పరిశీలించాలని ధర్మాసనం పార్లమెంట్‌ను కోరింది. 'మాకు ఎలాంటి సలహా ఇచ్చే అధికారం లేదు. అయినా అనర్హతపై స్పీకర్/చైర్మెన్లకు కల్పించబడిన హక్కులు రాజకీయ ఫిరాయింపులను సమర్థవంతంగా ఎదుర్కోగలదా? లేదా అనేది పార్లమెంట్ ఆలోచన చేయాలి. ప్రజాస్వామ్య పునాదులను నిలబెట్టే సూత్రాలను కాపాడుకోవాలంటే%ూ% ఈ విధానం సరిపోతుందా? లేదా ? అనేది పున:పరిశీలించాలి. ఇలాంటి అనర్హత పిటిషన్లలో లోపాలు పునరావతం కాకూడదంటే%ూ% దానిపై నిర్ణయం తీసుకోవడం పార్లమెంట్ బాధ్యత అని మేం భావిస్తున్నాం' అని సీజేఐ అభిప్రాయపడ్డారు.

# ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్ర..

మొదటి పేజీ తరువాయి)..



రాబోయే రోజుల్లో పేదలను అభివృద్ధి చేసే విధంగా ముందుకు కొనసాగుతామని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి గ్రామస్థాయిలో కూడా పార్టీ అధికారంలో ఉంటే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. పాదయాత్ర అనేది కాంగ్రెస్ పార్టీలో నరానరాల జీర్ణించుకుపోయిన అంశమని అన్నారు. పాదయాత్ర ద్వారానే దేశాన్ని చూడగలిగామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఉద్యమాలు, ఎన్నో యాత్రలు చేశారని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు ఇచ్చినందుకు ప్రజలు పార్టీని నమ్మారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల కాలంలో ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. బీజేపీ మెడలు వంచి బీసీ రిజర్వేషన్స్ తెచ్చుకునే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. నిజాం ప్రభువు వదిలేసిన లక్షల కోట్ల భూములను కేసీఆర్ ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకున్నారని విమర్శించారు. ఈ యాత్ర నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
01-08-2025



# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం...

**ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తుంది.**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ బొమ్మ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనహిత పాదయాత్ర కార్యక్రమానికి పరిగి నియోజకవర్గం రంగాపూర్ గ్రామం నుండి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఈ పాదయాత్రలో పాల్గొని సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సన్నదం చేయడానికి, కాంగ్రెస్ కేడర్లో ఉత్సాహంతో పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా తెలుసు కునేందుకు అవకాశం ఉందని దానిని పరిష్కారం చేందుకు శ్రమదానం ఉపయోగ పడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు, మాజీ శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంస్థ చైర్మన్లు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముది రాజ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సప్పిడి భాస్కర్, రఘుపతి రెడ్డి, కుమార్ యాదవ్, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం చెందిన

**భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచండి : దుబాస్ రాములు..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు గురువారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సహజ మరణం కు ప్రస్తుతం కార్మిక శాఖ ద్వారా ఇస్తున్న లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయలకు పెంచాలని, ప్రమాదవశాత్తు మరణం కు ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలని,డెలివరీ, కూతురుమ్యారేజ్ కు ప్రస్తుతం ఇస్తున్న 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచాలని మన యూనియన్ ఆధ్వర్యంలో 7 సంవత్సరాల నుండి వివిధ రూపాలలో అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిహారం పెంపు కొరకు భవన నిర్మాణ కార్మికులు ధర్నాలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కొరకు ఉపయోగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో దర్శన్, జావీద్, నగేష్, అహ్మద్, ఎల్లయ్య, సాయిలు, రాజామణి, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా కొనసాగుతున్న శ్రీ చైతన్య ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేయడం జరిగింది దానికి వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలను సారం సీజ్ చేయాలని తెలపడంతో స్థానిక రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలకు చేరుకొని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు తో పాటు మండల రెవెన్యూ అధికారి అశోక్, తదితరులు, పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళా మృతి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



పొలంలో వరి నారు తీస్తుండగా పాము కాటుకు గురై కన్నెబోయిన పుష్పలత (43) అనే మహిళ మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలో చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో కన్నెకంటి పరమేష్ కౌలు తీసుకున్న వ్యవసాయ భూమిలో పుష్పలత వరి నారు పీకుతున్న క్రమంలో మోకాలుకు పాము కాటుకు గురి కావడంతో అత్యవసరంగా 108 అంబులెన్స్ లో సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆమె అప్పటికి మృతి చెందినట్లు సూర్యాపేట వైద్యులు నిర్ధారించారు. దీనితో అనంతారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మా గ్రామానికి న్యాయం చేయండి సారూ.....

- నాయకులకు అధికారులకు చెప్పి చెప్పి అలసిపోయామని ఆవేదన
- పలుమార్లు వార్త కథనాలలో వచ్చిన పట్టించుకోని పాలకులు
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్తాల గ్రామానికి న్యాయం చేయండి సార్ అంటూ కొందరు యువకులు పస్తాల మెయిన్ రోడ్డు ప్రక్కన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గత పది సంవత్సరాల నుండి పస్తాల ప్రధాన రహదారి నడవ డానికి కూడా పనికిరాకుండా కంకర తేలి అధ్వాన్న ంగా తయారయ్యింది.అనేక సార్లు అధికారులకు విన్న వించినా ఫలితం లేకుండా పోతుంది. అధికారి న్యాయం చేయడం లేదని గ్రామ యువకులు కొందరు రోడ్డు పైన మాకు న్యాయం చేయండి సార్ అని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అదేవిధంగా పస్తాల ఊరిలో నుండి మోడల్ స్కూల్, గవర్నమెంట్ స్కూల్ వెళ్లడానికి స్కూల్ పిల్లలకు నడిచే పరిస్థితి కూడా లేదని గ్రామ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు అమలుచేయాలని లేదంటే పస్తాల మెయిన్ రోడ్డుపై ధర్నాలు రాస్తారోకోలు చేస్తాం,వచ్చే స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తామని యువకులు హెచ్చరించారు.

## భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి : సబ్ కలెక్టర్ కిరణ్మయి



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి.. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. నస్రుల్లాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై ఎంపీడీవో, డీఎల్‌పీవో, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి.. నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చూడాలని చెప్పారు.” ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## జగద్గురు డా.చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామిజీని దర్శించుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం బోర్లం గ్రామ శివారులో గల స్వయం భూ శ్రీఆదిబసవేశ్వర స్వామి వారిని దర్శించుకుని అనంతరం ఆలయానికి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వామి జీ ఆశీర్వాదం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వేదపండితులు, గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే కాంగ్రెస్ జనహిత పాదయాత్ర కు పరిగిలో శ్రీకారం : బండి రమేష్

**ముఖ్య అతిథిగా తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఆదేశాల మేరకు పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభించినటువంటి ప్రజల వద్దకే కాంగ్రెస్ అనే జనహిత- పాదయాత్రలో ముఖ్యఅతిథిగా ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, పాల్గొని పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ పాదయాత్రలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలుడి మృతి.. ప్రైవేటు ఆసుపత్రి ఎదుట కుటుంబీకుల ఆందోళన



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుంద మండల శాంతాపూర్ గ్రామానికి చెందినభానుప్రసాద్క(16)మంగళవారం రాత్రి జ్వరం రావడంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే ఆస్పత్రిలో పరిస్థితి విషమించినప్పటికీ పట్టించుకోలేదని, ఉదయం నిజామాబా ద్ర్పభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారని బాధితులు తెలిపారు.దీంతో బాలుడిని వెంటనే నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో బాలుడి మృతదేహాన్ని బాన్సువాడకు తీసుకెళ్లి ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. సీఐ అశోక్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సముదాయించారు .ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. స్వామివారి కృప పట్ల ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా భగవంతుని ఆశీస్సులు కోరారు.. అనంతరం శైలంలో నూతనంగా నిర్మించిన వెలమ గదుల సముదాయము ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కొండల రావు ... ఈసందర్భంగా దాతలను సత్కరించి సన్మానించడం జరిగింది..

## శుభ్‌మన్ గిల్ నయా రికార్డు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అరుదైన రికార్డును నెలకొల్పాడు. ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. ఓవల్‌లో జరుగుతున్న తొలి టెస్టులో గిల్ ఈ రికార్డును అందుకున్నాడు. టీమిండియా సారథిగా ఇప్పటి వరకు సునీల్ గవాస్కర్ పేరిట ఉన్న రికార్డును గిల్ తిరగరాశాడు. గవాస్కర్ 1978/79లో వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో 732 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు గవాస్కర్ పేరిట ఉన్న రికార్డును గిల్ బద్దలు కొట్టాడు. గిల్ ఇంగ్లండ్ సిరీస్‌లో ఇప్పటికే 743 పరుగులు సాధించాడు. కాగా, విరాట్ కోహ్లి 655 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో 2016/17లో జరిగిన సిరీస్‌లో కోహ్లి దీన్ని సాధించాడు.




**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999